# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 27-08-2024 సంపుటి : 06 సంచిక : 338 పేజీలు : 8 వెల : రూ







## ప్రజలకు బాబు కృష్ణాష్టమి శుభాకాంక్షలు

అమరావతి,ఆగస్ట్26 శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వది నం సందర్భంగా ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు అని అన్నారు. ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. 'ఆ శ్రీకృష్ణ భగవానుడు మీ కుటుంబాన్ని ఆనం దంతో,ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఆశీర్వదించాలని మనసారా కోరు కుంటున్నాను.గీతాసారంతో జీవిత సారం చెప్పిన శ్రీకృష్ణ పరమాత్ము డిని స్మరించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తుచేసుకుని ముందు కు సాగడమే. ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీ కృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్ధం చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాధించవచ్చు. కృష్ణాష్టమి సందర్భంగా ఆ నీలమేఘశ్యా ముని కృపా, కటాక్షం రాష్ట్రంపై సదా ఉండాలని కోరుకుంటున్నాను' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. .

# కాశ్మీర్ స్టార్ కాంపెయినర్ ప్రధాని మోడీ

## మొత్తం 40మందితో ప్రచార సారథుల జాబితా



న్యూఢిల్లీ,ఆగస్ట్26 : జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే 15 మంది అభ్యర్థుల తొలి జాబితాను సోమవారంనాడు విడుదల చేసిన బీజేపీ తొలి విడత ప్రచారంలో పాల్గొనే 40 మంది స్టార్ క్యాంపెయినర్ల జాబితాను కూడా విడుదల చేసింది. ఆ ప్రకారం జమ్మూకశ్మీర్ లీడ్ క్యాంపెయిర్‌గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉంటారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, జేపీ నడ్డా తదితరులు సైతం ఎన్నికల ప్రచారంలో కీలకంగా ఉంటారు. కాగా, స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల పేర్లను కూడా ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, హిమాచల్ ప్రదేశ్ సీఎం జైరామ్ ఠాకూర్ తొలిదశ ప్రచారంలో పాల్గొంటారు. బీజేపీ మాజీ ప్రధాన కార్య దర్శి, ఇటీవలే జమ్మూకశ్మీర్ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమితులైన రామ్ మాధవ్, జమ్మూకశ్మీర్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జి తరుణ్ చుగ్, జమ్మూకశ్మీర్ బీజేపీ చీఫ్ రవీందర్ రైనా, ఎంపీ జుగల్ కిషోర్ శర్మ, రాజ్యసభ సభ్యుడు గులాం అలీ ఖతన, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) అశోక్ కౌల్, జమ్మూకశ్మీర్ బీజేపీ ఉపాధ్యక్షుడు సోఫి యూసుఫ్ సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. 90 మంది సభ్యుల జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి మూడు విడతలుగా సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న పోలింగ్ జరుగుతుంది. అక్టోబర్ 4న ఫలితాలు వెలువడతాయి. 2019లో 370వ అధికరణ రద్దు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా రాష్ట్రాన్ని విభజించిన తరువాత జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవే కావడం విశేషం.

# రియల్ వ్యాపారులపై ఏపీ సర్కార్ పంజా

అమరావతి ఆగష్టు 26 ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం నియమాలు ఉల్లంఘిం చి అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న రియల్ వ్యాపారులపై పంజా విసిరింది. గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకుల అండదండలతో అక్రమంగా లేఔట్లు, వెంచర్లు వేసి ఇష్టానుసారంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన వారికి చంద్రబాబు ప్రభుత్వం చుక్కలు చూపిస్తోంది. ఎస్బీఐలో 175కోట్లు మాయం చేసిన సైబర్ నేరగాళ్ళు.. ఎలాగంటే! కడప సెంట్రల్ జైల్ పై శ్రద్ధ పెట్టిన చంద్రబాబు, వివేకా హత్య కేసు నిందితులకు షాక్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరుతో పాటు అన్నమయ్య జిల్లా (ఉమ్మడి చిత్తూరు జిల్లా)లో అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వారికి ఇప్పుడు సినిమా కనపడు తుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ నాయకులకు అన్ని రకాలుగా, ఆర్థికంగా సహాయ సహకారాలు అందించిన రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు చంద్రబాబు ప్రభుత్వం చెక్ పెట్టింది. అక్రమంగా ఏర్పాటు చేసిన లేఔట్లు, వెంచర్ల దగ్గర ప్రభుత్వ అధికారులు బోర్డులు పెడుతున్నారు. అందుకే ఈ 'హైడ్రా'మా: రేవంత్



సర్కారుపై ఏలేటి మహేశ్వర్ రెడ్డి కేఏ పాల్.! ఇది అక్రమంగా ఏర్పాట్లు చేసిన లేఔట్, వెంచర్లు, ఇక్కడ ఫ్లాట్లు కొనుగోలు చేస్తే ముందు ముందు చట్టపరంగా లేనిపోని ఇబ్బందులు ఎదురవుతాయని సంబంధిత అధికారులు బోర్డులు పెడుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తిరుపతి, తిరుచానూరు, చంద్రగిరి, చిత్తూరు నగరం, పలమనేరు, మదనపల్లె, పీలేరు, కాణిపాకం, బంగారుపాళ్యం, తవణంపల్లె ప్రాంతాల్లో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా వెంచర్లు, లేఔట్లు వేశారని అధికారులు గుర్తించారు. మిస్టర్ వెంకటరెడ్డి ఎక్కడ ?, జస్ట్ జగన్ భజన, రూ. 800 కోట్ల స్కామ్, ఇసుక స్వాహా పంచాయితీలు, మునిసిపాలిటీలు, నగరపాలక సంస్థల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే వీరు అక్రమంగా లేఔట్లు, వెంచర్లు వేశారని అధికారుల విచారణలో వెలుగు చూసింది. ఇలాంటి అక్రమ లేఔట్లు, వెంచర్ల గురించి సమాచారం సేకరించిన చంద్రబాబు ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం స్వచ్ఛ ఇవ్వడంతో అధికారులు రంగంలోకి దిగారు. ఇలాంటి అక్రమ లేఔట్లు, వెంచర్ల లో ఇల్లు కట్టుకోవడానికి ఫ్లాట్లు తీసుకుంటే చట్టపరంగా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని, ముందు జాగ్రత్తగా మీకు సలహాలు ఇస్తున్నామని సంబందిత అదికారులు బోర్డులు రాసి పెడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలోని కొందరు పెద్దల అండతో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లేఔట్లు, వెంచర్లు వేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు భారీ మొత్తంలో సొమ్ము చేసుకోవాలని ప్రయత్నించడంతో ఆ వ్యాపారులకు కూటమి ప్రభుత్వం చెక్ పెడుతోంది.

# లద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాలు

## సుసంపన్నమైన లద్దాఖ్ నిర్మాణమే లక్ష్యం
## ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ,ఆగస్ట్26 కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌కు సంబంధించి ప్రధాని మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ ప్రాంతంలో కొత్తగా ఐదు జిల్లాలు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. ఎక్స్ వేదికగా ప్రకటించారు. దీనికి సంబంధించిన కార్యచరణ త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా..'సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన లద్దాఖ్‌ను నిర్మించేందుకు ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఐదు కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్ణయించింది. షామ్, నుబ్రా, జన్‌స్కర్, ద్రాస్, చాంగ్‌థాంగ్ అనే ఐదు జిల్లాలను త్వరలో ఏర్పాటు చేయనున్నాం. దీని ద్వారా పాలన మరింత పటిష్టం అవుతుంది. ఇకపై ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలు మెరుగ్గా అందుతాయి. లద్దాఖ్ ప్రజలకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం' అని రాసుకొచ్చారు. 2019లో అప్పటి ఎన్డీయే ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఒకటి జమ్మూకశ్మీర్ అయితే మరొకటి లద్దాఖ్. అప్పట్నుంచి లద్దాఖ్ ప్రాంతంలో లేహ్, కార్గిల్ అనే రెండు జిల్లాలు మాత్రమే ఉన్నాయి. ఈ ప్రాంతం కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటుంది. తాజా నిర్ణయంతో జిల్లాల సంఖ్య ఏడుకు పెరగనున్నాయి. దీనిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ సైతం స్పందించారు. లద్దాఖ్ ప్రజలకు మంచి పాలన అందించేందుకు ఇది ఒక మంచి అవకాశం ఆయన చెప్పారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో కేంద్ర ప్రభుత్వ ఫలాలు కిందస్థాయి వరకూ చేరుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లద్దాఖ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ ఓ ట్వీట్ చేశారు.

# ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా బిజెపి

## పారదర్శకంగా పార్టీ సభ్యత్వ నమోదు
## బిజెపిని దెబ్బతీసేందుకు దుష్ప్రచారం
## బీజేపీ అధ్యక్షురాలు పురందరేశ్వరి

రాజమండ్రి,ఆగస్ట్26 : అత్యధికంగా సభ్యత్వం కలిగి ప్రపంచం లోనే అతిపెద్ద పారట్‌ఈగా బిజెపి ప్రజల్లో మన్ననలు పొందిందని బీజేపీ అధ్యక్షురాలు,రాజమండ్రి ఎంపీ పురందరేశ్వరి అన్నారు. బీజేపీ తెలుగు రాష్టాల్లో్ పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్న విషయం తెలిసిందే. రాజమండ్రి బీజేపీ కార్యాలయంలో ఎంపీ పురందరేశ్వరి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, సోము వీర్రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పురందరేశ్వరి మాట్లాడుతూ.. 2014లో నిర్వహించిన సభ్యత్వ నమోదు ఆన్ లైన్‌లో మొదటిసారిగా ప్రవేశపెట్టామన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, బీజేపీ దేశానికి సేవ చేసే అంశాలు, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అప్పట్లో ప్రజల వద్దకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. చైనాకు సంబంధించిన కమ్యూనిస్టు పార్టీ ప్రపంచంలోనే తొమ్మిది కోట్ల మంది సభ్యులతో అతిపెద్ద పార్టీగా అవతరించిందని



పురందేశ్వరి పేర్కొన్నారు. 2014 లో భారతీయ జనతా పార్టీ 11 కోట్ల మంది కొత్త సభ్యులు నమోదు చేసి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవిం చిందని పురందేశ్వరి తెలిపారు. ఎలాంటి అవినీతి మరకలేకుండా ప్రజాహితంగా తమ పార్టీ పని చేస్తోందన్నారు. భారత దేశంలో ఈ రోజుకి సభ్యుల సంఖ్య 18 కోట్ల వరకూ ఉందని పురందేశ్వరి తెలిపారు. 1980 వ సంవత్సరం లో ఇద్దరు పార్లమెంట్ సభ్యులతో మొదలైన బీజేపీ ప్రస్థానం, నేడు 240 మందీ పార్లమెంట్ సభ్యులను గెలిపించుకునే స్థాయికి వెళ్లిందని పురందేశ్వరి పేర్కొన్నారు.

# కంగనా రనౌత్‌కు బిజెపి షాక్

## ఆమె వ్యాఖ్యలతో సంబంధం లేదన్న బిజెపి

న్యూఢిల్లీ,ఆగస్ట్26 : బీజేపీ ఎంపీ, బాలీవుడ్ నటి కంగనా రనౌత్‌కు పార్టీ హైకమాండ్ షాకిచ్చింది. రైతు నిరసనల విషయంలో ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోకుంటే మన దేశంలో కూడా బంగ్లాదేశ్ లాంటి సంక్షోభం ఏర్పడవచ్చంటూ ఆమె చేసిన వ్యాఖ్యలతో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని బీజేపీ ప్రకటించింది. కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలకు పార్టీ బాధ్యత వహించబోదని స్పష్టం చేసింది. పార్టీ తరపున విధానపరమైన అంశాలపై మాట్లాడే అధికారం కంగనా రనౌత్‌కు లేదని, అందుకు ఆమెకు అనుమతి ఇవ్వలేదని తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటనలో బీజేపీ క్లారిటీ ఇచ్చింది. కంగనాను సున్నితంగా మందలించిన అధిష్ఠానం వివాదాస్పద వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని కోరింది. భవిష్యత్‌లో ఇలాంటి వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని సూచించింది. సమ్మిళిత అభివృద్ధికి కంగనా కట్టుబడి ఉండాలని సూచించింది. సామాజిక సామరస్య విధానాల విషయంలో పార్టీ నిబద్ధతతో ఉందని పునరుద్ఘాటించింది. కాగా రైతుల ఉద్యమంపై కంగనా రనౌత్ ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుల ఉద్యమంలో విదేశాల కుట్ర ఉందని అన్నారు. రైతు నిరసలను అదుపు చేయకపోతే బంగ్లాదేశ్ తరహా పరిస్థితులు వస్తాయని అన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో బీజేపీ అధిష్టానం ఈ దిద్దుబాటు చర్యలకు దిగింది. కాగా కంగనా రనౌత్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇదే తొలిసారి కాదు. 2020లో రైతుల నిరసనల సమయంలో పంజాబ్‌కు చెందిన ఒక మహిళా రైతును 'బిల్కిస్ బానో'గా అభివర్ణించింది. అంతకుముందు ఢిల్లీలోని షాహీన్ బాగ్‌లో పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో పాల్గొన్న ఒక వృద్ధురాలిని ఉద్దేశిస్తూ... ఆ మహిళ రూ.100కు అందుబాటులో ఉంటుందని, నిరసనల కోసం ఆమెను తీసుకెళ్లవచ్చునని పేర్కొన్నారు.

## మంత్రి అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు

# గత పాలనలో అప్పులే తప్ప ఆదాయం లేదు



అమరావతి ఆగష్టు 26 )గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారని ఏపీ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. గత ప్రభుత్వ వైఖరి కారణంగా రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని.. రూ.13లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని తెలిపారు. ఏ శాఖను రివ్యూ చేసినా.. ఎక్కడా అప్పులు తప్ప ఆదాయమే కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా.. ఒక్కొక్క హామీని నెరవేరుస్తుందని అచ్చెన్నాయుడు తెలిపారు. పెంచిన పింఛన్లను రాజకీయ, పార్టీలకు అతీతంగా అందించామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామని పేర్కొన్నారు. ఛాలెంజింగ్‌గా ఉన్న కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు మెచ్చే నాయకుడిగా పనిచేసి చూపిస్తానని వెల్లడించారు.అధికారుల బదిలీల్లో అక్రమాలు జరుగుతున్నాయని వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపైనా మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. అధికారుల బదిలీలు పారదర్శంగా జరుగుతాయని తెలిపారు. అటెండర్ నుంచి ఉన్నతాధికారి వరకు బదిలీల కోసం ఒక్క పైసా ఇచ్చినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బదిలీల కోసం పైరవీలను ప్రోత్సహించవద్దని సూచించారు.

# సంపాదకీయం

మంగళవారం 27-08-2024

## కేంద్రాన్ని నిలదీసే బాధ్యత చంద్రబాబుదే!

తెలుగువారు ఉన్నతంగా ఉండాలని ఆకాక్షించిన ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ఉద్దేశ్యం, లక్ష్యం మంచిదే అయినా అందుకు అనుగుణంగా అడుగులు వేయాలి. ఆయన ఇప్పుడు ఎన్‌డిఎ ప్రభుత్వంలో కీలక భాగస్వామి. అందువల్ల తన పరిధి మేరకు కేంద్రంతో పోరాడాలి. సాగిలపడే రాజకీయాలకు స్వస్తి పలకాలి. అభివృద్ధి విషయంలోనూ, ప్రజలు ఎదుర్కొంటున్న జిఎస్టీ లాంటి సమస్యలపైనా గట్టిగా నిలదీయాలి. అప్పుడే చంద్రబాబును కూడా ప్రజలు పూర్తిగా నమ్ముతారు. కేంద్రం ఇంతకాలం నాన్చివేత ధోరణతో ఏకపక్షంగా వ్యవహరించింది. ఇప్పుడు ఉమ్మడి నిర్ణయాలకు అవకాశం ఏర్పడింది. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలతో పాటు, ఉమ్మడి ఎపి విభజన సమస్యలపైనా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ దృష్టి సారించాల్సి ఉంది. ఈ విషయంలో మొహమాటాలకు పోకుండా..కాలయాపనకు తావులేకుండా కేంద్రంపై ఒత్తిడి తేవాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి దశాబ్దం కావస్తోంది. విభజన హామీలు అన్నీ అలాగే ఉన్నాయి. తాంబూలాలు ఇచ్చాం తన్నకు చావండి అన్న రీతిలో కాంగ్రెస్ విభజన చేసింది. తల్లినిబిడ్డను వేరు చేశారని ఆ తరవాత మోడీ అన్నారు. ఎవరు అధికారంలోకి వచ్చినా సమస్యలు మాత్రం గట్టెక్కలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. కేంద్రం అండగా లేకున్నా..సరైన సమయంలో పనులు చేయకున్నా..నిధులు విడుదల చేయకున్నా..అరకొర నిధులే విడుదల చేసినా.. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మాత్రం నెట్టుకు పోతున్నాయి. ఇదే క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో అప్పులు మోయలేనంతగా తయారయ్యాయి. గతలంఓ పాలన చేసిన కెసిఆర్, జగన్ వల్ల రెండు తెలుగు రాష్ట్రాలు అప్పులమూటను ప్రజల నెత్తిన పెట్టాయి. వ్యవసాయం, విద్యుత్ రంగాల్లో ఇంకా ప్రకగతి సాధించాల్సి ఉంది. తిరుగులేని విజయాలు నమోదు చేసుకోవాలంటే కేంద్ర సహకారం కూడా కావాలి. పారిశ్రామిక ప్రగతి, ఐటి విస్తరణకు తోపడ్పాటు అవసరం. ఎపి రాజధాని అమరావతికి 15వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించినా..వాటిని అప్పులు రూపంలో ఇవ్వడం సరికాదు. ఈ క్రమంలో ఎపికి ప్రత్యేకహోదా అన్నది ఇక ముగిసిన అధ్యాయం కావడంతో కనీసం అభివృద్ధి పథకాలతో అయినా ఆదుకోవాలి. వివిధ రంగాల్లో తోడ్పాటు అందించాలి. దశాబ్దకాలంగా దీనిపై దాగుడు మూతలు ఆడారు. చంద్రబాబును విమర్శించి గద్దెనెక్కిన జగన్ కూడా దాగుడు మూతల్లో ఆరితేరారు. తన కార్యం నెరవేరితే చాలన్న తీరులో ఆయన కేంద్రంతో సఖ్యంగా ఉన్నా..ఎపికి ఒనగూరిన ప్రయోజనం లేకుండా పోయింది. వ్యక్తిగత ఆస్తులు పెంచుకున్నారు. కేంద్రాన్ని నొప్పించకుండా కాలం వెళ్లబుచ్చుతూ వచ్చారు. రాజధాని అన్నది లేకుండా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడంలో కెసిఆర్ తన స్వార్థం చాటారు. అప్పులు చేసి, పనికిరాని ప్రాజెక్టుకు కట్టారు. ఒక్క కాళేశ్వరమే గాకుండా మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి భారీ జలాశయాలను నిర్మించి, రైతులను రాష్ట్రాన్ని నిండా ముంచారు. విద్యుత్ నిరంతరంగా ఉంటే పారిశ్రామకి ప్రగతికి ఢోకా ఉండదని భావించి ఇందులో దేశంలోనే ఎవరూ చేయని సాహసం చేశానని చెప్పుకున్నారు. తీరా అధికారం కోల్పోయాక లెక్కలు తీస్తే అందులోనూ అప్పుడు చేశారు. ఎపిలో కేంద్రం అడందండలు ఇచ్చినా..నిధులు సమకూర్చినా పోలవరం ఇంకా నానుతూనే ఉంది. రాజధాని అమరావతి అటకెక్కింది. రెండు రాష్ట్రాల మధ్య ఈ పదేళ్ల కాలంలో జరిగిన అభవృద్ధిని పోల్చడానికి ఇంతకన్నా గీటురాళ్లు అక్కర్లేదు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు తరవాత రాష్ట్రాలకు ప్రత్యేక హోదాలను పక్కన పెట్టారు. ఈ కారణంగానే ఎపికి ప్రత్యేక హోదా అన్న అంశం ఇక తెరపైకి రావడం లేదు. మళ్లీ దీనిపై పోరాడాలన్న ఆలోచన కూడా సరికాదు. అయితే ఎపితో పాటు తెలంగాణ సమస్యలను పరిష్కరించి నిధులు కేటాయించే విషయంలో కేంద్రం ఉదారంగా ఉండాలి. అనేక సమస్యలు ఉన్నాయి. వాటిని త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం చేయాలి. రాష్ట్రాల మధ్య అంతరాలు లేకుండా చూడాలి. రాష్ట్రాలు బలపడేలా కేంద్రం అందుకు సహకరించాలి. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలను అభివృద్ధి లో ముందుండేలా చేయాలి. ఇందులో భాగంగా ఎపి విభజనకు సంబంధించిన సమస్యలను త్వరగా పరిష్కరించాలి. ఆంధ్రప్రదేశ్‌కు ఐదేళ్లపాటు ప్రత్యేక హోదా ఇస్తామనీ, పన్ను రాయితీలను కల్పిస్తామనీ, ఆదాయంలో ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేస్తామనీ ఆనాటి ప్రధాని మన్మోహన్ చెప్పిన హామీలేవీ అమలుకు నోచుకో లేదు. రాష్ట్రంలో బాగా వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి ప్యాకేజీకి కూడా అతీగతీ లేదు. రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధుల కేటాయింపు విషయమై కేంద్రం నోరు మెదపడం లేదు. విభజన సమస్యలు,అసెంబ్లీ సీట్ల పెంపు, ఉద్యోగుల పంపకాలు, కొత్త రాష్ట్రానికి రాజధాని నిర్మించడం, ఆర్థికంగా అండగా నిలబడడం వంటి సమస్యలన్నీ మిధ్య అని తేలిపోయింది. ఇప్పటికీ పదేళు పూర్తి అయినా... ఇంకా అనేక సమస్యలు వెన్నాడుతూనే ఉన్నాయి. ఆయా సమస్యలను ఎంత త్వరగా పరిష్కరించారో వాటిని బట్టి కేంద్ర ప్రభుత్వ పనితీరును గుర్తించాల్సి ఉంటుంది. కానీ ఈ విషయంలో కేంద్రం పనితీరు గత కొన్నేళ్లుగా పరిశీలిస్తున్నా సానుకూల ధోరణి కానరావడం లేదు. ఏడు మండలాలను ఆగమేఘాల మీద ఎపిలో కలుపడానికి చొరవ చూపిన తెగువ మిగతా విషయాలపైనా చూపివుంటే ఈ పాటికి విభజన సమస్యలు కొలిక్కి వచ్చేవి. కీలక నిర్ణయాలు సత్వరంగా తీసుకుంటే వాటి ఫలాలు ప్రజలకు చేరుతాయి కనుక ప్రభుత్వం త్వరగా నిర్ణయాలు తీసుకోవాలి. నదీజలాల విషయంలో కూడా తాత్సారం కారణంగా తరచూ విభేదాలు వస్తూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా అవసరం లేదని, విభజన చట్టంలో పేర్కొన్న హామీలన్నీ నెరవేర్చామం టున్నారు. కనుక రాజకీయ నాయకులు కూడా ఈ విషయమై రాజకీయం చేయకుండా ఎపి అభివృద్ధితో పాటు ఆర్థికంగా కేంద్రసాయంపై పోరాడాలి.

# బైరాన్‌పల్లి నెత్తుటి గాథకు నేటితో 76ఏళ్లు

**-రజాకార్లపై తిరుగుబాటు అదో వీరపోరాటం**
**-సాయుధ పోరులో 118 మంది వీరమరణం**
**-చరిత్ర పుటల్లో స్థానం దొరకని రక్తాక్షరం**




సరిగ్గా 76 ఏళ్ల క్రితం...బైరాన్‌పల్లిలో నరమేధం... మట్టిమనుషుల తిరుగుబాటు.. దోపిడీపై దండయాత్ర.. నిజాం మూకలపై నిప్పుల యాత్ర.. అగ్ని జ్వాలలై రగిలిన నెత్తుటి మడుగు.. గడ్డి కోసిన చేతులే కొడవళ్లు పట్టాయి. బువ్వొండిన చేతులే తుపాకీలు పట్టాయి. దొరల దాష్టీకాలకు... రజాకార్ల రాక్షసత్వానికి వ్యతిరేకంగా పిడికిలెత్తాయి. గడీల పాలనను ప్రజలే తరిమికొట్టారు. సామాన్యులే సాయుధులై రణనినాదం చేశారు. రైతన్నలే నిప్పుకణికలై విప్లవ శంఖం పూరించారు. వీర యోధుల త్యాగాలకు నెత్తుటి సాక్ష్యవేు బైరాన్ పల్లి. నాటి తరానికే కాదు... నేటి తరానికీ స్ఫూర్తినిస్తోంది. 1948 ఆగస్టు 27న బైరాన్‌పల్లిలో నరమేధం జరిగింది. సాయుధ పోరులో 118 మంది వీరమరణం పొందారు. భారత చరిత్రలోనే మాయని మచ్చగా నిలిచినా... భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమైందిఅది 1948 ఆగస్టు 27ఆ రోజు బైరాన్‌పల్లిలో ఉన్మాదం తాండవించింది. గ్రామ స్వరాజ్యం కోసం 92 మంది ఒకే రోజు నిజాం సేనల చేతుల్లో బలయ్యారు.బైరాన్‌పల్లి పోరాటం కేవలం నిజాం వ్యతిరేక పోరాటమే కాదు.. చరిత్రలోకి తొంగిచూస్తే అది బ్రిటిష్ వ్యతిరేక పోరాటం.. సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమం.. నిజాం సేనలను తొలుత ఊరి పొలిమేరల్లోకి తరిమికొట్టిన సాహసం వారిది. గ్రామాలపై దాడులు చేసి ఊళ్లకు ఊళ్లే తగలబెట్టి వల్లకాడుగా మార్చారు రజాకార్లు. నిజాం రజాకార్ల అకృత్యాలకు ఎంతోమంది తమ మాన ప్రాణాలను కోల్పోయారు. వీరుల్ని నిరాయుధుల్ని చేసి ప్రాణాలు తీసిన పిరికిపందల చరిత్ర ఒక వైపు ఉంటే.. మరోవైపు త్యాగాల చరిత్ర.. వ్యక్తి స్వార్థం లేని ఒక సమూహ లక్ష్యం కలిగిన మహోన్నత చరిత్ర.. వరంగల్ జిల్లాలోని బైరాన్‌పల్లి నేడు వీర బైరాన్‌పల్లిగా మారింది. జనగామ డివిజన్ మద్దూర్ మండలంలోని గ్రామం బైరాన్‌పల్లి...ఏనాటికీ బైరాన్‌పల్లి పోరాట చరిత్ర మరువనిది. అనేకసార్లు నిజాం మూకలను తరిమికొట్టిన గ్రామం. వీరోచిత పోరాట కేంద్రం. నిజాం మూకల తూటాలకు, సైన్యం వికృత క్రీడకు బలిపశువయినా శౌర్యాన్ని చూపింది. తిరుగుబాటుకు నెలవుగా మారింది. పోరాటకాలంలో బైరాన్‌పల్లి ప్రజలు ప్రక్క గ్రామాల ప్రజలకు అండగా నిలిచారు. రజాకార్లకు ఎదురొడ్డి త్యాగాలు చేశారు. సాటి మనిషి పట్ల ఆ గ్రామం చూపిన తెగువ తెగిపోతున్న మానవ సంబంధాలకు ఆదర్శం. ఆపదొస్తే ఆదుకోవటం ఎంత బాధ్యతో లింగాపూర్ ఘటన అద్దంలా కనబడుతున్నది. ఆంధ్రమహాసభ పేరుతో ప్రజల్లోకి వచ్చిన ఎర్రజెండా నింపిన చైతన్యం అలాంటిది.ఓ వైపు యావత్ భారతదేశం స్వాతంత్ర్య సంబురాల్లో మునిగితేలుతూ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుతుండగా మరో వైపు నిజాం రాజుల ఏలుబడిలో ఉన్న పల్లెలన్నీ రజాకారు మూకల ఆగడాలు, దుశ్చర్యలతో వణికిపోతున్నాయి. రజాకార్లను ఎదురించి పోరాడలేక పల్లె ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కాలం వెల్లదీస్తున్నారు. రజాకార్ల దురాగతాలను భరించలేక వారిపై తొలిసారిగా తిరుగుబాటు ప్రకటించి జంగ్‌సైరన్ చేసిన గ్రామమే.. వీరబైరాన్‌పల్లి. ఈ గ్రామానికి ఉన్న చారిత్రక నేపథ్యం మరే గ్రామానికి లేదనడంలో సందేహం లేదు. బైరాన్‌పల్లి.. ఈ ఊరు పేరు వింటేనే రజాకార్లు హడలిపోతారు. గ్రామంలో అడుగుపెట్టేందుకు నిజాం సైన్యాలు వణికిపోతాయి. పిల్లల నుంచి పడుచు యువతుల దాకా..అంతా ఒక్కటై హైదరాబాద్ సంస్థానాన్ని సవాల్ చేస్తున్న కాలమది. నిజాం చీకటిపాలన నుంచి బయటపడి భారత యూనియన్‌లో ప్రజాస్వామిక స్వేచ్ఛాగాలులు పీల్చాలని ప్రతి గుండె, ప్రతి గ్రామం తహతహలాడుతున్న సందర్భమది. వరంగల్ జిల్లా బైరాన్‌పల్లి (నాటి నల్లగొండ జిల్లా) ఈ ఆకాంక్షలకు నిలువెత్తు ఆకృతిగా నిలిచింది. ఫలితం..గ్రామరక్షణ దళం ఏర్పాటుబైరాన్‌పల్లిలో ఇమ్మడి రాజిరెడ్డి, దుబ్బారి రామిరెడ్డి, మోటం రామయ్యలాంటి యువకులు గ్రామరక్షణ దళాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వానికి పన్నులు కట్టడం మానేశారు. దొరలపై ధిక్కార స్వరం వినిపించి గ్రామమంతా ఒకేతాటిపై నిలిచేలా చేశారు. తమ పొరుగు గ్రామమైన లింగాపూర్‌పై దాడిచేసి ధాన్యాన్ని ఎత్తుకెళుతున్న క్రమంలో... బైరాన్‌పల్లి గ్రామరక్షక దళం నాయకులు, గ్రామస్తులంతా ఏకమై గొడ్డళ్లు, బరిసెలు, ఒడిసెలతో ఎదురుదాడికి దిగారు. దీంతో కక్షగట్టిన రజాకార్లు బైరాన్‌పల్లిని విధ్వంసం చేయాలనే నిర్ణయానికొచ్చారు.1948 మే నెలలో బైరాన్‌పల్లిపై దాడికి విఫలయత్నం1948 మే నెలలో 60 మంది రజాకార్లు తుపాకులతో బైరాన్‌పల్లిపై దాడికి ప్రయత్నించి విఫలమయ్యారు. రెండోసారి 150 మంది రజాకార్లు పోరుగ్రామంపై దాడికి పాల్పడి ఓటమి చెందారు. ఇలా రెండుసార్లు ఘోరంగా విఫలమైన రజాకార్లు బైరాన్‌పల్లిపై ప్రతీకారం పెంచుకున్నారు. 1948 ఆగస్టు 27న రాక్షసులు పంజా విసిరారు. పారిపోవడానికి ప్రయత్నించిన ప్రజలందరిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మహిళలను నగ్నంగా చేసి.. బతుకమ్మ ఆడించిన రజాకార్ల పైశాచిక ఆనందం నేటికీ వారి మనసుల్లో మానని గాయంగానే మిగిలిపోయింది.అవి రజాకార్లు గ్రామాలపై పడి ధన, మాన, ప్రాణాలను దోచుకుంటూ రాక్షస క్రీడలను కొనసాగిస్తున్న రోజులు. వారిని ఎదిరించి పోరాడేందుకు యువకులంతా కలిసి గ్రామ రక్షక దళంగా ఏర్పడ్డారు. దూళ్మిట్ట, కూటిగల్, లింగాపూర్, బైరాన్‌పల్లిలోని గ్రామ రక్షక దళాలు బైరాన్‌పల్లిని ముఖ్య కేంద్రంగా చేసుకొని రజాకార్ల ఆగడాలను తిప్పికొట్టసాగారు. దీనికి ప్రతిగా రజాకార్లు గ్రామాలపై మూకుమ్మడి దాడులు చేస్తూ ఇళ్లను తగులబెట్టి దోపిడీకి పాల్పడే వాళ్లు. గ్రామాలపై దాడులు చేసి దోచుకున్న సంపదతో తిరిగి రజాకార్లపై బైరాన్‌పల్లి వద్ద దూబూరి రాంరెడ్డి, ముకుందాడ్డి, మురళీధర్‌రావు నాయకత్వంలో గ్రామ రక్షణ, గెరిల్లా దళాలు దాడిచేసి దోపిడీ సంపదను స్వాధీనం చేసుకొని పంచిపెట్టాయి.ఈ ఘటన తర్వాత బైరాన్‌పల్లిపై రజాకార్లు ఏ క్షణాన్నైనా దాడికి పాల్పడే అవకాశముందనే అనుమానంతో గ్రామం నడిబొడ్డున ఎత్తైన బురుజు నిర్మించారు. బురుజుపైన మందుగుండు సామగ్గ్రిని నిల్వ చేసుకున్నారు. అనుమానితులు కనిపిస్తే బురుజుపై కాపాలా ఉండే ఇద్దరు వ్యక్తులు నగారా (బెజ్జాయి) మోగించడంతో ఆ శబ్దానికి సమీప గ్రామాలైన వల్లంపట్ల, కూటిగల్, బెక్కల్, కొండాపూర్, లింగాపూర్, దూళ్మిట్ట గ్రామాల ప్రజలు పరిగెత్తుకొంటూ వచ్చేవారు. రెండుసార్లు బైరాన్‌పల్లిపై దాడికి ప్రయత్నించిన రజాకార్లను గ్రామరక్షక దళాలు తిప్పికొట్టడంతో 40 మంది రజాకార్లు ప్రాణాలు కోల్పోయారు. దీంతో కక్షగట్టిన రజాకార్లు ఏరియా కమాండర్ ఆషీం ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి రప్పించిన 500 మంది నిజాం సైనికులతో 1948 ఆగస్టు 27 తెల్లవారుఝామున బైరాన్‌పల్లిపై మూకుమ్మడి దాడి చేసి ప్రతీ ఇంట్లోకి ప్రవేశించి యువకులను బంధించి ఊరిబయటకు తీసుకువచ్చి లెంకలుగట్టి 96 మందిని కాల్చి చంపారు. మహిళలను వివస్త్రలుగాచేసి కుప్పగావేసిన మృతదేహాల చుట్టూ నగ్నంగా బతుకమ్మ ఆడించారు.బైరాన్‌పల్లిలో ఆరోజు ఏం జరిగింది..

## విడిపోతే పడిపోతాం : జన్మాష్టమి వేడుకల్లో యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్

: దేశ ప్రజలు కలిసికట్టుగా ఉంటేనే జాతి మనుగడ సాగుతుందని యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ అన్నారు. జన్మాష్టమి వేడుకల సందర్భంగా ఆగ్రాలో సోమవారం ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ మనమంతా కలిసి ఉంటేనే జాతి పటిష్టంగా ఉంటుందని చెప్పారు. బంగ్లాదేశ్ సంక్షోభాన్ని ఉటంకిస్తూ మనం విడిపోతే



బలహీనవడతామని వ్యాఖ్యానించారు. ఐక్యత లేకుండా మనం ఏదీ సాధించలేమని, మనం ఐక్యంగా ఉంటే విజయాలు సాధిస్తామని చెప్పుకొచ్చారు. బంగ్లాదేశ్‌లో ఏం జరిగిందో మనం చూశాం..మనం ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించగలం విడిపోతే భంగపడతామని స్పష్టం చేశారు. బంగ్లాలో జరిగిన పొరపాట్లు ఇక్కడ పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. విడిపోతే మనం పడిపోతామని యోగి ఆదిత్యానాథ్ చేసిన వ్యాఖ్యలపై ఎస్పీ చీఫ్, యూపీ మాజీ సీఎం, ఎంపీ అఖిలేష్ యాదవ్ స్పందించారు.బంగ్లాదేశ్ అలజడిపై యోగి ఇటీవల ప్రకటన ప్రధాన మంత్రి పదవిపై ఆయన ఆశలను వెల్లడిస్తోందని అన్నారు. ప్రధాని పదవిపై తాను కన్నేశానని ఇప్పటికే పలుమార్లు యోగి ఆదిత్యానాథ్ సంకేతాలు పంపారని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. తమ విషయాల్లో ఆయన జోక్యం చేసుకోరాదని ఢిల్లీలోని అధికారులు స్పష్టం చేస్తారని తాను అనుకుంటున్నానని అఖిలేష్ పేర్కొన్నారు.

## వైరా ఆర్య వైశ్య ఎన్నికలకు నామినేషన్లు దాఖలు

ఖమ్మం ఆగస్టు 26 (న్యూస్ పల్స్)వైరాలోని వాసవి కళ్యాణ మండపంలో వైరా మండల ఆర్యవైశ్య అధ్యక్షుని ఎన్నికకు నామినేషన్లు పోటాపోటీగా దాఖలు చేశారు.సాధారణ ఎన్నికల మరిపించే విధంగా నామినేషన్ను వేసేందుకు ఆర్యవైశ్యులు మొగ్గు చూపారు. ఎన్నికల అధికారులుగా చారుగుండ్ల వెంకటలక్ష్మి, నరసింహారావు, మహంకాళి శ్రీనివాసరావు, వంగవీటి రాజశేఖర్ ఉండగా ఎన్నికల పరిశీలకులుగా వనమా విశ్వేశ్వరరావు, నూకల వాసు,వనమా కిరణ్ అన్నారు. వచ్చేనెల ఒకటో తారీఖున జరిగే వైరా మండల ఆర్యవైశ్య అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవం కాకపోవడంతో జిల్లా ఆర్యవైశ్య మహాసభ పరిశీలకులు ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించాలని నిర్ణయించారు.ఇక పోటాపోటీగా పోటీలో నిలబడటంతో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎన్నికలకు వెళ్లి ప్రజాస్వామ్యంలో గెలిపించుకోవాలని తీర్మానించడంతో వచ్చేనెల లో ఒకటవ తారీకు ఎన్నికలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఇందులో భాగంగా ఎన్నికలకు అధ్యక్ష పదవికి మిట్టపల్లి రాఘవరావు,మిట్టపల్లి కిరణ్ లు నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థులకు ఓటు వేసే విధానాన్ని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు అవగాహనను ఏర్పాటు చేసేందుకు అభ్యర్థులు ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఒకరిపై మరొకరు పై చేయి సాధించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికలకు కులగణన అడ్డు...?

నల్గొండ, ఆగస్టు 26 గ్రామ పంచాయతీల పదవీ కాలం పూర్తై ఏడు నెలలు కావొస్తోంది. ఇప్పటికీ పంచాయతీల ఎన్నికలపై ఒక స్పష్టత రాలేదు. రాష్ట్రంలో కుల గణన జరిగాకే, కొత్త రిజర్వేషన్లు నిర్ణయించి ఎన్నికలు జరపాలన్న డిమాండ్ ఆయా కుల సంఘాల నుంచి ఉంది. మరో వైపు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే గ్రామీణ ఓటర్ల తుది జాబితాను సిద్ధం చేయాలని, అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ లిస్టులు ఆధారంగా తుది డ్రాఫ్ట్ కు రూప కల్పన చేయాలని షెడ్యూలు సిద్ధం చేసింది. ఈ హడావుడి చూసి ఈ ఏడాది నవంబర్ లో, లేదంటే వచ్చే ఏడాది జనవరిలో ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారం ఊపందుకుంది. కానీ, స్థానిక సంస్థల ఎన్నికలు ( గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ లు, జిల్లా పరిషత్ లు) జరపాలంటే కులగణన ప్రధాన అడ్డంకింగా నిలుస్తోందన్నఅభిప్రాయం వ్యక్తం అవుతోంది.తెలంగాణ శాసనసభకు గత ఏడాది జరిగిన ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ను ప్రకటించింది. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు తాము అధికారంలోకి వచ్చాక కులగణన చేపడతామని ప్రకటించింది. ఆ తర్వాత స్థానిక రిజర్వేషన్లను సవరించి ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొంది. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కులగణనకు అనుకూలంగానే హామీలు ఇచ్చింది. జాతీయ కాంగ్రెస్ విధాన నిర్ణయంలో భాగంగానే తెలంగాణ పీసీసీ కూడా తమ ఎన్నికల మేనిఫెస్టోలో కులగణన అంశాన్ని చేర్చింది. ఇటీవల సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా రాష్ట్ర రవాణ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ' కుల గణన పూర్తి చేశాకే స్థానిక సంస్థలు నిర్వహిస్తాం..' అని పేర్కొన్నారు.మరో వైపు రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.క్రిష్ణయ్య ' సమగ్ర కులగణన చేపట్టాలి. కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలి. స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలి..' అని కొద్ది రోజుల కిందట కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల పదవీకాలం పూర్తయ్యి ఏడు నెలలు కావొస్తోంది. 2019 జనవరిలో పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఏడాది జనవరి 31వ తేదీతో పంచాయతీల పదవీ కాలం పూర్తయ్యింది. నాటి నుంచి పంచాయతీల పాలన స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లోకి వెళ్లింది. మరో వైపు రెండు నెలల కిందటే జిల్లా పరిషత్, మండల పరిషత్ ల పదవీకాలం పూర్తయ్యింది. పంచాయతీ ఎన్నికల తర్వాత మండల పరిషత్ లు, జిల్లా పరిషత్ లకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది.రాష్ట్ర వ్యాప్తంగా 12,993 గ్రామ పంచాయతీలు, 32 జిల్లా పరిషత్ లు, 540 మండల పరిషత్ లు వీటి పరిధిలో వార్డు సభ్యులు, మండల ప్రాదేశిక నియోజకవర్గ (ఎంపీటీసీ) సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ (జెడ్పీటీసీ) సభ్యులు పోస్టులకు ఎన్నికలు జరగాలి. ఇంకో వైపు వచ్చే ఏడాది జనవరిలో పట్టణ స్థానిక సంస్థలైన నగర పంచాయతీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పదవీ కాలం కూడా పూర్తి కావొస్తోంది. రాష్ట్రంలో 147 నగర పంచాయతీలు, 129 మున్సిపాలిటీలు, 17 కార్పొరేషన్లు ఉన్నాయి. దీంతో మొత్తంగా అటు గ్రామీణ, ఇటు పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ తన హామీని నిలబెట్టుకుని కులగణన త్వరగా పూర్తి చేస్తుందా? అన్న అంశంపై చర్చ జరుగుతోంది.ప్రతీ పదేండ్లకు ఓ మారు జరిగే జనాభా లెక్కలు దేశంలో ఈ సారి జరగలేదు. 2011 తర్వాత 2021 లో జనాభా లెక్కింపు జరగాల్సి ఉన్నా ఇప్పటికీ మొదలు కాలేదు. సరైన సమయంలో జనాభా లెక్కలను పూర్తి చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం దిల్లీలో మీడియాకు వెల్లడించారు. ఇప్పుడు రాష్ట్రంలో చేపట్టాల్సి ఉన్న కులగణనను మరి ఏ ప్రాతిపదికన చేస్తారన్న అంశంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. వాస్తవానికి కొన్ని రాజకీయ పార్టీలు, దేశంలోని కొన్ని రాష్ట్రాలు కుల గణనకు వ్యతిరేకంగా ఉన్నాయి. కులాల వారీగా జనాభా లెక్కలు తీయాలంటే ఇప్పటికిప్పుడు చేతిలో ఉన్న సమాచారం 2011 లెక్కలే. జనాభా లెక్కలు జరిగి ఇప్పటికే పదమూడేళ్లు గడిచిపోయింది.కొత్త జనాభా లెక్కలు తీయాల్సిన ఉన్న నేపథ్యంలో, 2011 జనాభా లెక్కల జాబితాతో సంబంధం లేకుండా కొత్తగా జనాభాను ముఖ్యంగా కులాల వారీగా ప్రభుత్వం చేపడుతుందా అన్న చర్చ కూడా జరుగుతోంది. జనాభా లెక్కల కోసం అటు కేంద్రం తన బడ్జెట్ లో కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కులగణన కోసం బడ్జెట్ లో చేసిన కేటాయింపులు గానీ సంత్రుప్తికరంగా లేవన్న విమర్శ ఉంది. ఈ నేపథ్యంలో.. రాష్ట్రంలో కుల గణన ఎప్పుడు మొదలవుతుంది..?

# వైసీపీ నేతల రాసలీలల కథలు

కాకినాడ, ఆగస్టు 26 ఓ గోరంట్ల మాధవ్.. ఓ దువ్వాడ శ్రీనివాస్. ఇప్పుడు లేటెస్ట్‌గా అనంతబాబు. వైసీపీ నేతల్లో ఒక్కొక్కరిది ఒక్కో లెక్క. వీళ్లెవరు అంచనాలకు అందరనే చెప్పాలి. ఎందుకంటే ఒక్కోక్కరిది ఒక్కో కథ. కాదు.. కాదు.. రాసలీల కథ.ఇది లేటెస్ట్‌గా వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు సంబంధించి లీక్ అయిన వీడియో. ఓ మహిళతో వీడియో కాల్ మాట్లాడుతూ.. అసభ్యంగా ప్రవర్తించిన వీడియో ఇది. ఈ వీడియోను లీక్ చేసింది అధికార తెలుగుదేశం పార్టీ. అంతేకాదు ఈ వీడియోని ట్యాగ్ చేస్తూ తీవ్ర విమర్శలు చేసింది టీడీపీ. జలఖ అంటే యువజన శృంగార రసిక పార్టీ అంటూ సెటైర్లు వేసింది.నిజానికి అనంతబాబు ఇలా వార్తల్లోకి రావడం ఇది తొలిసారి కాదు. గతంలో ఓ దళిత వ్యక్తిని హత్య చేసి డోర్ డెలివరీ చేసినట్టుగా ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడేమో వీడియో కాల్ మాట్లాడుతూ తన పర్సనల్ ప్రైవేట్ పార్ట్స్ చూపిస్తూ నానా హంగామా చేశారు. ఈ వీడియోను ఎవరు రికార్డ్ చేశారో తెలీదు కానీ.. ప్రస్తుతం టీడీపీ రిలీజ్ చేసింది.. ఇప్పుడిది వైరల్‌గా మారింది. దీంతో వైసీపీ మరోసారి ఇరుకున పడిందనడంలో ఎలాంటి డౌట్ లేదు. నిజానికి దళితుడి హత్య ఇష్యూ తర్వాత ఆయనపై వైసీపీ సస్పెన్షన్ వేటు వేసింది. కానీ ఆయన జైలు నుంచి వచ్చిన మళ్లీ మాములుగానే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మళ్లీ ఇప్పుడేమో ఇలా మరోసారి పరువు పోగొట్టుకున్నారు అనంతబాబు.అనంతబాబే కాదు.. గతంలో గోరంట్ల మాధవ్‌ది కూడా ఇదే తంతు. గతంలో ఆయన కూడా ఓ మహిళతో న్యూడ్‌గా వీడియో కాల్ మాట్లాడారు. ఈ వీడియో కూడా అప్పట్లో వైరల్‌గా మారింది. దీంతో అప్పుడు తీవ్ర కలకలమే రేగింది. బాధ్యతగల ఎంపీ పదవిలో ఉండి.. ఇలా అసభ్యంగా ప్రవర్తించడమేంటని తీవ్ర విమర్శలు వచ్చాయి. వెంటనే ఆయన రాజీనామా చేయాలన్న డిమాండ్స్ కూడా వినిపించాయి. ఆయనపై కూడా వైసీపీ వేటు వేసింది.ఇక లెటెస్ట్‌గా దువ్వాడ శ్రీనివాస్ ఇష్యూ. ఆయన భార్య శ్రీనుకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడం. సీన్‌లోకి మాధురి ఎంట్రీ ఇవ్వడం.. ఆయనకు మద్దతు పలకడం.. ఇలా కథ రకారకాల మలుపులు తిరిగింది. దీంతో ఆయన పరువు బజారుపాలైంది. దీంతో ఆయనకు ఇచ్చిన జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించింది వైసీపీ.ఇలా ఒకరి తర్వాత ఒకరు వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు వైసీపీ నేతలు. అయితే లెటెస్ట్ వీడియోపై అనంతబాబు రియాక్టయ్యారు. తనపై కుట్ర జరుగుతుందని.. ఇది మార్ఫ్‌డ్ వీడియో అంటున్నారు.అంతేకాదు ఈ వీడియోను చూపించి డబ్బులు వసూలు చేయాలని చూస్తున్నారంటూ కూడా ఆరోపిస్తున్నారు. ఎవరి మాటలు ఎలా ఉన్నా.. ఎవరి ఆరోపణలు ఏవైనా.. ప్రస్తుతం ఈ వీడియో మాత్రం నెట్టింట్లో చాలా వైరల్‌గా మారింది. వైసీపీ నేతలపై తీవ్ర విమర్శలైతే మొదలయ్యాయి.

## ఇంటిగ్రేటెడ్ బస్సు టెర్మినల్ కు త్వరలో శంఖుస్థాపనః ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతిః ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనమేరకు ఇంటిగ్రేటెడ్ బస్సు టెర్మినల్ కు త్వరలో శంఖుస్థాపన చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. 2014-19 చంద్రబాబు నాయుడు పాలనలో పురాతనమైన సెంట్రల్ బస్టాండ్ స్థానంలో ఇంటిగ్రేటెడ్ బస్సు టెర్మినల్ నిర్మించాలని నిర్ణయించారని .ఆయన తెలపారు. కానీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బస్టాండ్ నిర్మాణాన్ని పట్టించుకోకపోవడంతో బస్టాండ్ నిర్మాణం జాప్యమైందని ఆయన చెప్పారు. ఎన్ హెచ్ ఎల్ ఎం ఎల్ సిఈఓ ప్రకాష్ గౌర్, ప్రాజెక్ట్ డైరక్టర్ పూజా మిత్రాలను ఆదివారం సాయంత్రం ఆర్టీసి గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే ప్రత్యేకంగా భేటి అయ్యారు. ఇంటిగ్రేటెడ్ బస్సు టెర్మినల్ డిజనైన్ పై త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు సిఈఓ ప్రకాష్ గౌర్ ఎమ్మెల్యే కు వివరించారు. డిజైన్స్ ఆమోదించిన వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తామని సిఈఓ తెలిపారు. నవంబర్ లోపు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి మార్చిలో నూతన బస్టాండ్ పనులకు శ్రీకారం చుట్టుతామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యంమత్రిగా తిరిగి రావడంతో తిరుపతివాసుల చిరకాల వాంఛ నెరవెరనుందని ఆయన చెప్పారు. ప్రయాణికులు, భక్తులకు ఆధునాతన సౌకర్యాలతో నూతన బస్టాండ్ రూపుదిద్దుకుంటుందని ఆయన తెలిపారు. ఈ భేటిలో జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్ రెడ్డి తదిరత అధికారులు పాల్గొన్నారు.....

## అడవిలోకి చొరబడుతున్న 19మంది అరెస్టు

### 3కార్లు, గొడ్డళ్లు, రంపాలు స్వాధీనం

తిరుపతి నాగపట్ల అటవీ ప్రాంతంలోకి చొరబడుతున్న 19మందిని టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేసి, వారి నుంచి మూడు కార్లు, 4పిడిలేని ఇనుప గొడ్డళ్లు, ఒక ఇనుప బారీస, 4ఇనుప రంపాలు స్వాధీనం చేసుకున్నారు.టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.శ్రీనివాస్ అధ్వర్యంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన కేఎస్కే లింగాధర్ టీమ్ ఆదివారం కూంబింగ్ చేపట్టింది.ఈ బృందం బాకరాపేట చేరి, అక్కడ నుంచి శ్రీవారిమెట్టు వైపు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వస్తుండగా, చంద్రగిరి మండలం నాగపట్ల అటవీ పరిధిలోని నరసింగాపురం రైల్వే గేటు సమీపంలోని రైల్వేఅండర్ బ్రిడ్జి సమీపంలోని నిషేధిత అటవీ ప్రాంతంలో మూడు వాహనాలు కనిపించాయి. వాహనాలను చుట్టుముట్టి తనిఖీ చేస్తుండగా, అందులోని వ్యక్తులు పారిపోయే ప్రయత్నం చేశారు. వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. కారులో నాలుగు పిడిలేని గొడ్డళ్లు, ఒక ఇనపు బారిస, నాలుగు ఇనుప రంపాలు ఉన్నాయి. వారిని విచారించగా ఎర్రచందనం కోసం అడవిలోకి వెళుతున్నట్లు తెలిసింది. అరెస్టయిన వారిలో తిరుపతి సత్యనారాయణపురంకు చెందిన ఎన్బీ శివ (45), డీ. జానకిరామ్ (36),రైల్వే కోడూరుకు చెందిన నాయని శివ (36), తోట లక్ష్మీపతి (30), కార్వేటి నగరానికి చెందిన ప్రభాకర్ (45), తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన దక్షిణా మూర్తి (29), సినరాజా (49), కుమార్ చిన్నపయ్యన్ (35), తిరుపత్తూరు జిల్లాకు చెందిన రామలింగరాజు (54), పార్తిబన్ కుమార్ (24), స్వామినాథన్ అన్నామలై (38), వాసుమణి (23),ఆర్ రవి (40), ఏ. అన్నామలై (35), కార్తీక్ (42), సేతుమణి (26), శంకర్ (44), కుమార్ రాజా (44), కార్తీక్ (25)లు ఉన్నారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయగా, సీఐ సురేష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

# టీడీపీ ఖాతాలోకి మాచర్ల మున్సిపాల్టీ

గుంటూరు, ఆగస్టు 26 ,మాచర్లలో సీన్ మారుతోంది. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి బెయిల్ వచ్చిన రోజే షాక్ తగిలింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినా, స్థానిక సంస్థల్లో బలంగా ఉన్నామనుకున్న వైసీపీ పీఠాలు ఒక్కొక్కటిగా కదిలిపోతున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో ఏకపక్షంగా ఏకగ్రీవం చేసుకున్న మున్సిపాలిటీ అనూహ్యంగా కూటమి ఖాతాలో చేరిపోయింది. ఒక్క సభ్యుడూ లేని టీడీపీ.మాచర్ల మున్సిపాలిటీపై జెండా ఎగరేయడమే రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది.మాచర్ల? పల్నాడు ప్రాంతంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు చిరునామా.రాష్ట్రం మొత్తం ఎన్నికలు ఒక ఎత్తైతే? మాచర్లలో పోలింగ్ అంటేనే వేరే లెవెల్. దాడులు, దౌర్జన్యాలు, హింసాకాండ మాచర్లలో చాలా.. చాలా? కామన్‌గా చెబుతుంటారు.. గత మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ నేతలు బోండా ఉమ, బుద్దా వెంకన్న ప్రయాణిస్తున్న కారుపై జరిగిన దాడే మాచర్లలో దౌర్జన్యకాండకు నిదర్శనమని అంటుంటారు.ఇక ఆ తర్వాత జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ మాచర్ల మున్సిపాలిటీని ఏకపక్షంగా ఏకగ్రీవం చేసుకుంది. మున్సిపాలిటీలో మొత్తం 31 స్థానాలు ఉండగా, మొత్తం 31 చోట్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అనుచరులే కౌన్సిలర్లుగా గెలిచారు. ఆ తర్వాత ఏడాదికి ఒకరు చొప్పున మున్సిపల్ చైర్మన్లుగా వ్యవహరించాలని నిర్ణయించారు...2020లో ఎన్నికలు జరిగితే, తొలిసారి టీడీపీ నేతలపై దాడి కేసులో నిందితుడు తురకా కిశోర్‌ను చైర్మన్‌గా ఎంపిక చేశారు. ఆ తర్వాత బోయ రఘురామిరెడ్డి మున్సిపల్ చైర్మన్ అయ్యారు. వీరి తర్వాత మూడో చైర్మన్‌గా ఏసోబు బాధ్యతలు స్వీకరించగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆయన రాజీనామా చేశారు.ఇప్పుడు ఆయన స్థానంలో వైసీపీకి చెందిన మరో నేతను ఎన్నుకోవాల్సి వుండగా, టీడీపీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి చక్రం తిప్పడంతో మాచర్ల మున్సిపాలిటీ టీడీపీ ఖాతాలో చేరిపోయింది. ప్రస్తుతం వైస్ చైర్మన్‌గా ఉన్న పోలూరి నరసింహారావును చైర్మన్ చేశారు ఎమ్మెల్యే జూలకంటి. టీడీపీలో చేరిన కౌన్సిలర్లు అంతా పోలూరికి మద్దతివ్వడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది.మున్సిపాలిటీలో టీడీపీకి ఒక్క సభ్యుడూ లేకపోయినా, పసుపు జెండా రెపరెపలాడటం హాట్‌టాపిక్‌గా మారింది. అందులోనూ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి బెయిల్ వచ్చిన రోజే షాక్ ఇచ్చింది టీడీపీ. వైసీపీకి చెందిన 16 మంది కౌన్సిలర్లను టీడీపీలో చేర్చుకుని మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది టీడీపీ. మున్సిపాలిటీలో 31 మంది సభ్యులకు గాను 16 మంది కౌన్సిలర్లు, ఎక్స్ అఫీసియో హోదాలో ఎమ్మెల్యే ఓటు కలిసిరావడంతో టీడీపీ ఖాతాలో చేరింది మాచర్ల మున్సిపాలిటీ.ఇక మిగిలిన కౌన్సిలర్లలో ఒకరు వరుసగా మూడు సమావేశాలకు గైర్హాజరు అవడంతో వేటు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదేవిధంగా టీడీపీ నేతలపై దాడి కేసులో నిందితుడైన మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిశోర్ అజ్ఞాతంలో ఉన్నారు. ఇక మరికొందరు కౌన్సిలర్లు టీడీపీ లేదా జనసేనలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారంటున్నారు. దీంతో మున్సిపాలిటీలో టీడీపీ మరింత బలపడే సూచనలు కనిపిస్తున్నాయంటున్నారు.మాచర్ల అంటే వైసీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అడ్డాగా చెప్పేవారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఆయనకు ఎదురేలేదన్నట్లు పవర్ చూపించే వారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా మాచర్లలో పిన్నెల్లి చెప్పిందే శాసనం అన్నట్లు నడిచేది. ఇక ఆయనకు ప్రత్యర్థిగా గత ఎన్నికలకు ముందు ప్రస్తుత ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి బాధ్యతలు స్వీకరించిన నుంచి పిన్నెల్లికి కౌంట్‌డౌన్ మొదలైందనే టాక్ ఉంది. బ్రహ్మారెడ్డి రంగంలోకి దిగిన తర్వాత మాచర్లలో టీడీపీ నేతలు, కార్యకర్తలకు ఆత్మస్థైర్యం వచ్చింది.గత ఎన్నికల్లో పిన్నెల్లికి దీటుగా నిలవడంతోపాటు, పకడ్బందీగా పోల్ మేనేజ్‌మెంట్ చేయడంలో సక్సెస్ అయ్యారు. దీంతో అసాధ్యమనుకున్న గెలుపును సుసాధ్యం చేసుకోవడమే కాకుండా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిని కోలుకోని విధంగా దెబ్బతీశారు. ఎన్నికల హింస కేసులో ఆయన అరెస్టు అవ్వగా, ఆయన సోదరుడు ఇప్పటికీ పరారీలో ఉన్నారు. దీంతో మాచర్లలో వైసీపీ కార్యకర్తలు చల్లా చెదురయ్యారు. ఇక ఇదే సమయంలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి చాకచక్యంగా పావులు కదిపి మాచర్ల మున్సిపాలిటిలో పసుపు జెండా రెపరెపలాడించారు.ఒక్క మాచర్ల మున్సిపాలిటీయే కాదు నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు కూడా టీడీపీతో టచ్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇస్తే.. వారంతా కండువాలు మార్చేయడానికి రెడీగా అంటున్నారట.. ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీలో కొనసాగడం కష్టంగా భావిస్తున్న నేతలు? పార్టీ ఫిరాయించేందుకు తహతహ లాడుతున్నట్లు చెబుతున్నారు.ఐతే మున్సిపాలిటీని దక్కించుకున్న హుషారులో ఉన్న టీడీపీ కొన్ని మండలాల్లో ఎంపీపీ పదవులను కైవసం చేసుకోడానికి పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఐతే, వైసీపీ అధికారంలో ఉండగా, టీడీపీ నేతలు, కార్యకర్తలతో వివాదాలకు దిగిన వారిని మాత్రం దూరంగా ఉంచాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు. మొత్తానికి మాచర్లలో స్థానిక సంస్థల పీఠాలు అన్నీ కదిలిపోతున్నాయి.

# తాడిపత్రిలో ఒంటరి

అనంతపురం, ఆగస్టు 26 తాడిపత్రి నియోజకవర్గం పేరు వింటేనే చాలు రాష్ట్రవ్యాప్తంగా అందరికీ గుర్తొచ్చేది ఫ్యాక్షన్. నాటి నుంచి నేటి వరకు ఫ్యాక్షన్ మూలాలు ఉన్న నియోజకవర్గాల్లో తాడిపత్రి కూడా ఒకటి. ఆ ఫ్యాక్షన్ మూలాలు కాస్త రాజకీయంగా మారాయి. రెండు కుటుంబాల మధ్య ఆధిపత్య పోరుకు దారితీశాయి. సై అంటే సై అంటూ ఒకపక్క జేసీ కుటుంబం మరోవైపు కేతిరెడ్డి కుటుంబం కాలు దువ్వుతున్నాయి. ఎవరిది అధికారం ఉంటే అక్కడ వారిదే పైచేయి. ఒకప్పుడు రెండు కుటుంబాలు ఒకే పార్టీలో (కాంగ్రెస్) లో ఉండేవి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండు కుటుంబాల మధ్య ఒక ఒప్పందం కుదిర్చి గొడవలను సర్దుమణిగేలా చేశారు. తాడిపత్రి నియోజకవర్గంలో గత నాలుగు దశాబ్దాలుగా జెసీ కుటుంబానిదే హవా కొనసాగుతూ వస్తుంది. ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా జెసి దివాకర్ రెడ్డి జెసి ప్రభాకర్ రెడ్డి కొనసాగుతూ వచ్చారు. వారి అధికారానికి అడ్డుకట్ట వేయాలంటే తాడిపత్రిలో మరో బలమైన నేతను దించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి భావించారు. అందుకు అనుగుణంగానే జెసి కుటుంబానికి ప్రత్యర్థి అయిన కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రి నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించారు. దీంతో తాడిపత్రి రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. 2019 వరకు జెసి కుటుంబం హవా కొనసాగినప్పటికీ 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేపట్టింది. తాడిపత్రి నియోజకవర్గంలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి గెలుపొందారు. ఇక్కడి నుంచి జెసి కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ అలాగే ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి జెసి ఆర్థిక మూలాలను దెబ్బ తీసే విధంగా వ్యూహాలు రచించారు. జెసి ట్రావెల్స్ లో అక్రమాలు జరిగాయని జెసి ప్రభాకర్ రెడ్డిని జెసి అస్మిత్ రెడ్డి పై కేసులు బనాయించి జైలుకు కూడా పంపించారు. ఇక అప్పటినుంచి ఈ ఆధిపత్య పోరు మరింత ఎక్కువయింది. ఇద్దరి మధ్య సవాళ్లు ప్రతి సవాళ్లతో తాడిపత్రి హోరెత్తింది. పెద్దారెడ్డి అధికారంలో ఉన్నప్పుడు పోలీసుల సహాయంతో జెసిని ఇంటి బయట కూడా రానివ్వకుండా అనేకమార్లు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఏక్కడ ఏ ధర్నా కానీ, ఆందోళన చేసే ప్రయత్నం చేసినా అడ్డుకున్న ప్రయత్నం చేసేవారు.ఇక పెద్దారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఒక అడుగు ముందుకేసి ఏకంగా జెసి ప్రభాకర్ రెడ్డి ఇంట్లోకి వెళ్లి ఆయన సోఫాలో కూర్చున్నాడు. ఆ సమయంలో జెసి ప్రభాకర్ రెడ్డి ఇంట్లో లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని చెప్పొచ్చు.2019 ఎన్నికల తర్వాత రాష్ట్రంలో జరిగిన అన్ని మున్సిపాలిటీ ఎన్నికల్లో వైసిపి కైవసం చేసుకోగా ఒక తాడిపత్రిలో మాత్రం జెసి ప్రభాకర్ రెడ్డి మార్కు చూపించారు. ఆ ఎన్నికల్లో తాడిపత్రిలో ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ గెలుపొందారు. అక్కడి నుంచి మరింత రంజుగా రాజకీయం మొదలైంది. నువ్వా నేనా అన్నట్టు ఇద్దరు నేతలు కూడా సవాళ్లు ప్రతి సవాళ్లతో వాడి వేడిగా తాడిపత్రి పట్టణంలో మాటల యుద్ధం కొనసాగింది. ఇంతలోనే సార్వత్రిక ఎన్నికలు రానే వచ్చాయి 2024 సార్వత్రిక ఎన్నికల్లో తాడిపత్రి నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జెసి ఆస్మిత్ రెడ్డి గెలుపొందారు ఆ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఓటమి చెవి చూశారు. పోలింగ్ రోజు పోలింగ్ అనంతరం జరిగిన అల్లర్లలో ఇద్దరు నేతలను తాడపత్రి నియోజకవర్గం నుంచి కోర్టు ఆదేశాలతో పోలీసులు బయటికి పంపించారు.సార్వత్రిక ఎన్నికల అనంతరం కేతిరెడ్డి పెద్దారెడ్డి ఒంటరి అయ్యాడని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అధికారం ఉన్నప్పుడు అంతా తమదే అన్నట్లు ఉన్న నేతలు కూడా అధికారం పోవడంతో కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఒంటరి ని చేశారు. ఎన్నికలు ముగిసి దాదాపు మూడు నెలలు కావస్తున్న ఇప్పటివరకు కూడా మాజీ ఎమ్మెల్యేకి తాడిపత్రిలోకి ఎంట్రీ లేదంటే అర్థం చేసుకోవచ్చు ఎలాంటి పరిణామాలు ఉన్నాయో అని. పెద్దారెడ్డికి సొంత పార్టీ నుంచి కూడా పెద్దగా మద్దతు లభించలేదనీ గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. 2024 ఎన్నికల సమయంలో పెద్ద రెడ్డి ఇంట్లోకి పోలీసులు వచ్చి తన ఇంట్లో ఉన్న సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు... ఆ సమయంలో కూడా ఒక వైసీపీ అధినేత జగన్ తప్ప మిగిలిన నాయకులు ఎవరూ కూడా తనకు సంఘీభావం తెలపలేదు. తాజాగా తాడిపత్రికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వెళ్లడంతో అక్కడ భారీ ఎత్తున గొడవ జరిగింది. తన అనుచరుడు మురళి ఇంట్లోకి టీడీపీ కార్యకర్తలు వెళ్లి విధ్వంసం సృష్టించారు. ఎదెబ్విషయంలో జిల్లా ఎస్పీని కలిసి ఎందుకు అనంతపురం జిల్లా నేతలు ముకుమ్మడిగా పెద్దారెడ్డి తో కలిసి వెళ్లారు... కానీ కేవలం ముగ్గురు, నలుగురు నాయకులు మాత్రమే పెద్దారెడ్డికి సంఘీభావం తెలిపేందుకు ముందుకు వచ్చారని టాక్ వినిపిస్తోంది. తన పక్కనే ఉన్న సింగనమల వైసిపి నాయకులు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదని తెలుస్తోంది...కేవలం మాజీ మంత్రి శంకర్ నారాయణ, అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, అనంతపురం మాజీ ఎంపి తలారి రంగయ్య మాత్రమే ఎస్పీని కలిసేందుకు వచ్చారు. రాప్తాడు, గుంతకల్లు , సింగనమల నాయకులు ఎవరు అటు వైపు కూడా చూడలేదు. ఎస్పీని కలిసి ఎందుకు సొంత పార్టీ నాయకులు రాకపోవడం తో పెద్దారెడ్డి ఒంటరయ్యాడని వైసిపి పార్టీలో నాయకులు చర్చించుకుంటున్నారు.

# బావ, బామ్మర్దుల సవాల్

శ్రీకాకుళం, ఆగస్టు 26 వరసకు బామ్మర్దులు.. రాజకీయాల్లో రాటుదేరినవారు.. ఆ ఇద్దరూ ఇప్పుడు గట్టి ప్రత్యర్థులు. వారే ఆముదాలవలస టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం. రవికుమార్ కి.. సొంత బావ తమ్మినేని. తోడబుట్టిన వాణిని రవి కుమార్ సీతారాంకిచ్చి వివాహం జరిపించారు. అలాగే సీతారాం సొంత అక్క రవికుమార్ తల్లి. ఒకప్పుడు అందరూ కలిసి మెలిసి ఉండేవారు. ఆముదాలవలస నియోజకవర్గ రాజకీయాలను శాసించేవారు.తెలుగుదేశం పార్టీలో తమ్మినేని సీతారాం ఒక వెలుగు వెలిగారు. ఎమ్మెల్యేగా 4 సార్లు, మంత్రిగా ఎన్టీఆర్, చంద్రబాబు మంత్రివర్గంలో పనిచేసిన అనుభవం కూడా ఉంది. ఎక్కడ పొరపొచ్చాలు వచ్చాయో కానీఇద్దరినీ రాజకీయంగా విడదీసింది.. కుటుంబాలుకూడా వేరుపడ్డాయి.. కొంతమంది సీతారాంవైపు.. మరికొందరు రవికుమార్ వైపు చెదిరిపోయారు.. గత పదిహేనేళ్లుగా ఇద్దరూ వేరువేరు పార్టీలలో ఉంటూ ఒకరి మీద ఒకరురాజకీయ కత్తులు దూసుకుంటున్నారు. తమ్మినేని గడిచిన రెండు దశాబ్దాలలో కేవలం ఒకసారిమాత్రమే గెలిస్తే కూన రవికుమార్ రెండు సార్లు గెలిచారు. అయితే అంతకు ముందు ఆముదాలవలసలో నాలుగు సార్లు గెలిచిన చరిత్ర తమ్మినేనికి ఉంది. మంత్రి పదవులూ చేపట్టారు. జిల్లాలో ప్రముఖ నాయకుడిగా గుర్తింపు పొందారు. రాజకీయంగా సీనియర్ గా తమ్మినేని ఉంటే, టీడీపీలో రవికుమార్ రాజకీయంగా రాటుదేలారు.ఇటీవల ఎన్నికల్లో ఆముదాలవలస నుంచి బావను ఓడించి మంచి మెజారిటీతో ఎమ్మెల్యే పీఠం దక్కించుకున్నారు. అయినప్పటికీ వారి మధ్య అనేక విషయాల్లో అభిప్రాయాలు అలుముకుంటున్నాయి. ఎన్నికల ముందు విభేదించిన రవికుమార్ ఇప్పుడు తాజాగా తమ్మినేని అక్రమాల చిట్టాను బయటకు తీసే పనిలో ఉన్నారు. తమ్మినేని తప్పుడు డిగ్రీపైసమగ్ర దర్యాప్తు కోసంస్పెషల్ టీంనే నియమించాలనిప్రభుత్వాన్ని కోరారు. సీఐడీ చేత విచారణ జరిపించాలని రవికుమార్ ఫిర్యాదు చేశారు. తమ్మినేనివి ఫేక్ డిగ్రీ సర్టిఫికేట్లు అని అంతే కాకుండా ఆస్తులకూ ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించినగొప్పతనం ఆయనదే అని రవికుమార్ అంటున్నారు. 7 ఆస్తుల విషయంలో తమ్మినేనిఫేక్ డాక్యుమెంట్లు సృష్టించారని ఆ లెక్కలు అన్నీతేల్చే పనిలో రవికుమార్ కంకణంకొట్టుకున్నారు.ప్రభుత్వం దృష్టికి అన్నివిషయాలు తీసుకొస్తున్నారు. తమ్మినేని అక్రమాల చిట్టా అంతా తన వద్ద ఉందని ఆయన మీద పూర్తి విచారణ వేసి నిగ్గుతేల్చేందుకు అంతా సిద్ధం చేశామని రవికుమార్ ప్రకటించారు. తమ్మినేని వర్సెస్ రవికుమార్ గా ఆముదాలవలసలో సాగుతున్న ఈ రాజకీయం క్రీడ ఆసక్తిగా మారింది.రాజకీయంగా ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ మాజీ స్పీకర్ తమ్మినేని ఒక వైపు.. దూకుడు రాజకీయాల్లో తనకు సాటి ఎవరూ లేరని పేరు తెచ్చుకున్న బావమరిది రవికుమార్ మరో వైపు ఉన్నారు. ఉన్నట్టుండి ఎన్నికల అనంతరం ఒక్కసారిగా ఆముదాలవలసలో ఈ రాజకీయ విస్ఫోటనం వెనక కుటుంబ కథా చిత్రం పైకి రావడం పై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.గతం నుంచి కూడా బావా బామ్మర్దుల తగాదా ఒకరికొకరు తిట్టుకోవడంతోనే సరిపోయేది గతంలో కూన రవికుమార్ ఎమ్మెల్యేగా, విప్ గా ఉండేవారు. ఆముదాలవలస నియోజకవర్గంలో ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఆ సమయంలోనే తమ్మినేని సీతారాం మీద కూడా ఎన్నో ఇబ్బందులు పెట్టారని.. అందుకే అధికారంలోకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత తమ్మినేని సీతారాం కూడా స్పీకర్ గా పవర్ ఫుల్ గా ఉండడంతో కూన రవికుమార్ పై కూడా ఎన్నో కేసులు పెట్టించారని ఆరోపణలు ఉన్నాయి.అప్పట్లో కోన రవికుమార్ అధికారులని తిట్టడంతో పెద్ద దుమారమే లేపింది. స్పీకర్ గా ఉన్న తమ్మినేని సీతారాం ఉన్నతాధికారులతో మాట్లాడి రవికుమార్ ను ఎలాగైనా సరే అరెస్టు చేయాలని చెప్పేసి కూడా ఆదేశాలు జారీ చేశారని టాక్ ఉంది.

# సిక్కోలులో శివమణి...

శ్రీకాకుళం, ఆగస్టు 26 శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి చర్చనీయాంశమవుతున్నారు. మనిషి కాస్త పలచగా కనిపిస్తున్నా నిర్ణయాలు తీసుకోవడంలో మాత్రం గట్టిగానే ఉంటున్నారు. ఎస్పీగా మొదటి పోస్టింగ్ కావటం, యువరక్తం ఉరకలవేస్తుండటంతో తన మార్క్ ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. జనాల్లోకి మరింత వెళ్లేలా ట్రై చేస్తున్నారు. ఒకవైపు నేరాల అదుపు చేసే ప్రయత్నాల్లో ఉంటూనే డిపార్ట్‌మెంట్‌లోని గంజాయి మొక్కలను గుర్తించి వారికి ట్రీట్మెంట్ ఇస్తున్నారు. ఐపీఎస్ ట్రైనింగ్, ఆ తరువాత మావోయిస్టుల ఏరివేత ప్రక్రియలో ఓఎస్డిగా పని చేశారు మహేశ్వరరెడ్డి. అయితే క్షేత్ర స్థాయి పరిస్థితులు వేరు కావడంతో కాస్త తడబడుతున్నారు. మహేశ్వరరెడ్డి ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే డిపార్ట్మెంట్లోని 'చేతివాటం' అధికార్లపై దృష్టి పెట్టారు. ఉన్నతాధికారులకు తొత్తులుగా ఉంటూ పోలీస్ స్టేషన్లను సెటిల్మెంట్ కేంద్రాలుగా మార్చేసిన ఎస్ఐలు, సీఐలను గుర్తించి గట్టి వార్నింగ్‌లే ఇస్తున్నారు. తమకు బదిలీ వేటు తప్పదని గ్రహించి ప్రస్తుతానికి సైలెంట్‌గా ఉంటున్నారు. అయితే ఏ స్టేషన్లో ఉన్నా ఎస్పీ పర్యవేక్షణలోనే ఉండాలి కనుక కాస్త జాగ్రత్తగా ఉంటున్నారు. రికమండేషన్స్‌తో పోస్టింగ్స్ తెచ్చుకుంటున్న వారు ఆటలు కూడా ఎస్పీ ముందు సాగడం లేదని టాక్.



ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహిస్తూ..బాధితుల నుంచి వినతులు స్వీకరిస్తున్నారు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి. సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న వారిని చూసి పోలీస్ సబ్ డివిజన్‌లలో కూడా వినతులు స్వీకరించాలని నిర్ణయించుకున్నారు. జిల్లా కేంద్రానికి బాగా దూరంగా ఉన్న ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాల బాధితులకు అందుబాటులో ఉండేలా కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో వినతులు స్వీకరించాలని డిసైడ్ అయ్యారు. ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌కు స్వయంగా హాజరై ప్రజల ఇబ్బందులు వినబోతున్నారు మహేశ్వరరెడ్డి. ప్రతి శుక్రవారం ఉదయం 11.30 గంటల నుంచి అందుబాటులో ఉంటానని ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, కంచిలి, వజ్రపుకొత్తూరు, మందస, పలాస, నందిగాం, టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, మెళియాపుట్టి మండలాల ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీకాకుళం జిల్లా సముద్ర తీర ప్రాంతంలో ప్రత్యేక గస్తీకి ప్రయత్నాలు

# శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఏపీఎస్ ఆర్టీసీ సిబ్బందికి మధ్యాహ్న భోజనం..

ఎమ్మిగనూరు ఆగష్టు 26 విభారె న్యూస్...స్థానిక ఏపీఎస్ఆర్టీసీ ఎమ్మిగనూరు డిపోలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని మూడవ సోమవారం నాడు డిపో మేనేజర్ బి అమర్నాథ్ ఉరుకుంద సర్వీసు చేస్తున్నటువంటి డ్రైవర్ కండక్టర్లకు మధ్యాహ్న భోజనాన్ని నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పంచి పెట్టారు. కార్యక్రమానికి దాతగా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సీనియర్ సభ్యుడు వై. రామచంద్ర భోజన ప్యాకెట్లను సమకూర్చి ధాతగా వ్యవహరించారు . ఈ కార్యక్రమంలో నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్, కండక్టర్ సుగ్రీవుడు, డ్రైవర్ బి .మునిస్వామి, యస్.యునస్ ,ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్ష కార్యదర్శులు ఎండి గౌస్ ఎమ్మెస్ వాసులు బసవరాజు సహాయ కార్యదర్శి శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ సర్వీస్ చేస్తూ ఉరుకుంద వెళ్లేటప్పుడు మధ్యలో ఎక్కడైనా ట్రాఫిక్ జామ్ అయి నిలబడిపోయి భోజనాలు లేకుండా డ్రైవర్ కండక్టర్లు ఇబ్బంది పడకుండా శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని డ్రైవర్ కండక్టర్లకు మధ్యాహ్న భోజన ప్యాకెట్లను అందజేస్తున్నామని ప్రతి సోమవారము, గురువారం ఇతర డిపోల నుండి స్పెషల్ బస్సులను తీసుకువచ్చి నడుపుతున్నట్లు ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్, కార్యదర్శతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణమాసంలో సోమవారం,గురువారం లలో స్పెషల్ బస్సులు ఆదరించి డిపో అభివృద్ధికి తోడ్పటునందించిన ప్రయాణికులతో పాటు ఎమ్మిగనూరు డిపో సిబ్బందికి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. వచ్చే సోమ గురు వారాలలోకూడ బస్లు నడపబడునని తెలిపారు.



## కష్టపడిన వారిని పార్టీ గుర్తు పెట్టుకుంటుంది...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-మన టిడిపి యప్ ద్వారా టిడిపి కార్యక్రమాలను విస్తృతంగా సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసినందుకు మంత్రి నారా లోకేష్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అభినందన మరియు ప్రోత్సాహక పత్రాలను డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం అందచేయడం జరిగి ఈ సందర్భంగా సూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడిన వారిని పార్టీ ఎప్పుడు గుర్తుంచుకుంటుందని జగన్ ప్రభుత్వం సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మన టిడిపి యాప్ ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని పార్టీ మిమ్మల్ని ప్రత్యేకించి గుర్తించి పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు అనంతరం ప్రోత్సాహ పత్రాలు పొందిన వారిలో ఒకరైన ఈతకాయల వేణుగోపాల్ మాట్లాడుతూ యాప్ లో మేము చేసినటువంటి ప్రచారాలను గుర్తించినందుకు పెద్దాయన సూర్య ప్రకాశ్ రెడ్డి కి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## కృష్ణాష్టమి, కృత్తికా నక్షత్రం సందర్భంగా సూర్య దేవాలయంలో ప్రత్యేక పూజలు...



కర్నూలుజిల్లాప్రతినిధిఆగష్టు26 విభారె న్యూస్...శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రావణ బహుళ అష్టమి శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ స్వామి కి ప్రత్యేక పూజలు, శ్రావణ సోమవారం సందర్భంగా శ్రీ గౌరీ శంకర స్వామి వారికి ప్రాతః కాలంలో లఘున్యాస పూర్వక రుద్రాభిషేకములు జరిగినవి ,అష్టమి సందర్భంగా అనఘాష్టమి వ్రతములు కృత్తికా నక్షత్రం సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి కి విశేష అభిషేకములు సుబ్రహ్మణ్య హోమము జరిగినది భక్తులు అన్ని కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి వార్ల కృపకు పాత్రులు అయినారు...

## శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెల్పిన జిల్లా ఎస్పీ...

కర్నూలు జిల్లా ప్రతినిధి ఆగష్టు 26 విభారె న్యూస్..శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు, పోలీసులకు , వారి కుటుంబ సభ్యులకు , మీడియా సోదరులకు కర్నూలు జిల్లా పోలీసుశాఖ తరపున కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఐపియస్ శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కృష్ణాష్టమి రోజు శ్రీ కృష్ణుడు మీ యొక్క ఒత్తిళ్ళను , ఆందోళనలన్నింటినీ తొలగించి, మీకు మీకుటుంబ సభ్యులకు ప్రేమ,శాంతి, ఆనందాన్ని అందివ్వాలని కోరుకుంటూ జిల్లా ఎస్పీ శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకృష్ణజన్మాష్టమి సామరస్యపూర్వక సమాజాన్ని నిర్మించడానికి పునాదిని ధృవీకరిస్తుందని శ్రీ కృష్ణుడు తన సందేశంలో పేర్కొన్నారు. ఈ పర్వదినం సందర్భంగా ప్రజలలో సోదరభావం, స్నేహం, సామరస్యం మరింత బలోపేతం కావాలని శ్రీకృష్ణ వరమాత్మని జన్మాష్టమి సందర్భంగా ప్రజల జీవితాల్లో సంతోషం వెల్లివిరియాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.




## పెద్దారెడ్డి పై నియోజకవర్గ బహిష్కరణ.. వేటు

**వైసీపీ సీనియర్ నాయకుడు ఉమ్మడి అనంతపురం జిల్లా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దిరెడ్డి కి భారీ షాక్ ఇచ్చిన జిల్లా ఎస్పీ**



శ్రీ సత్య సాయి జిల్లా ఆగస్టు 26 మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దిరెడ్డి తాడపత్రి నియోజకవర్గం బహిష్కరణ చేసిన జిల్లా ఎస్పీవైసీపీ సీనియర్ నాయకుడు, ఉమ్మడి అనంతపురం జిల్లా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి భారీ షాక్ తగిలింది. ఆయనపై జిల్లా ఎస్పీ.. నియోజకవర్గ బహిష్కరణ వేటు వేశారు. తాము అనుమతి ఇచ్చే వరకు నియోజకవర్గంలోకి అడుగు పెట్టడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. ఈ మేరకు పెద్దారెడ్డి ఇంటి కి నోటీసులు పంపించారు. నిజానికి ఎన్నికల ఫలితాల తర్వాత.. జరిగిన ఘర్షణల నేపథ్యంలో పెద్దారెడ్డిపై అనధికార వేటు కొనసాగుతోంది. ఆయనను నగరంలోకి ఒకరకంగా చెప్పాలంటే జిల్లాలోకి కూడా పోలీసులు అనుమతించడం లేదు. అయితే.. ఏదో ఒక కారణంగా పెద్దారెడ్డి మాత్రం నియోజకవర్గంలోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, పెద్దారెడ్డి వచ్చినప్పుడల్లా.. ఘర్షణలు జరుగుతున్నాయి. ఇటీవల నాలుగు రోజుల కిందట కూడా.. పెద్దారెడ్డి నియోజకవర్గంలోకి ఎంట్రీతో తీవ్ర దుమారం రేగింది. ఆయన నియోజకవర్గంలోకి వచ్చాడని తెలుసుకున్న టీడీపీ నాయకులు.. ఆయనను ప్రశ్నించేందుకు ఇంటికి చేరుకున్నారు. దీంతో వైసీపీ నేతలు, కార్యకర్తలు పోగై.. ఇరు పక్షాల మధ్య యుద్ధవాతా వరణం నెలకొంది. వ్యక్తులకు పెద్దగా గాయాలు కాలేదుకానీ.. ఇరు పక్షాలకు చెందిన వాహ నాలు తగులబెట్టుకున్నారు. పెద్దారెడ్డి ఇంటి అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ క్రమంలోనే పోలీసులు.. పెద్దారెడ్డిని అక్కడి నుంచి అనంతపురం పట్టణానికి పంపించేశారు. కాగా? ఎన్నికల తర్వాత చెలరేగిన హింస.. అనంతర పరిణామాలపై ఇప్పటికే కేసులు నమోదై.. విచారణ పరిధిలో ఉన్నాయి. ఇక, ఇటీవల చోటుచేసుకున్నఘర్షణల నేపథ్యంలో ప్రభుత్వానికి డీజీపీ నివేదిక సమర్పించారు. తాడి పత్రిలో ఇరు పక్షాలు.. అంటే.. టీడీపీ, వైసీపీ కీలక నాయకులు ఉంటే ఇలాంటి ఘర్షణలే ఉంటాయని తేల్చి చెప్పారు. దీంతో గెలిచిన జేసీ అస్మిత్ రెడ్డి కుటుం బాన్ని అలానే ఉంచి.. వివాదాల ను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్న వైసీపీ నాయకుడు, పెద్దారెడ్డిని నియోజకవర్గ బహిష్క రిస్తూ.. ఎస్పీ ఆదేశాలు చేయడం గమనార్హం.

## శ్రీశైల మహా క్షేత్రంలో శాస్త్రోక్తంగా గోపూజ



శ్రీశైలం నంద్యాల జిల్లా శ్రీశైలం దేవస్థానం లోకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీగోకులంలో గోపూజను నిర్వహించింది. ప్రతినిత్యం ఆలయంలో ప్రాతకాల సమయంలో నిత్యసేవగా గోపూజ నిర్వహించబడుతున్నప్పటికీ, కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ రోజు నిత్యసేవతో పాటు విశేషంగా గోపూజ జరిపించబడింది. శాస్త్రోక్తంగా జరువబడిన ఈ గోపూజలో ముందుగా ఆలయప్రాంగణంలోని శ్రీగోకులములోగోవులకు,గోవత్సాలకు (ఆవుదూడలకు) పూజాదికాలు జరిపించబడ్డాయి. ఈ విశేష కార్యక్రమములో ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు, వేదపండితులు పూజాసంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పములో సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, అతివృష్టి, అనావృష్టి నివారించబడాలని, పాడిపంటలతో దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అగ్నిప్రమాదాలు, వాహనప్రమాదాలు మొదలైనవి నిరోధించబడాలని, అందరికి శ్రేయస్సు కలగాలని చెప్పబడింది. ఆ తరువాత పూజాదికాలు నిర్విఘ్నంగా జరిగేందుకుగాను ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసూక్తంతోనూ, గో అష్టోత్తర మంత్రంతోనూ, గోవులకు షోడశ ఉపచారాలతో పూజా దికాలు జరిపించబడ్డాయి. చివరగా గోవులకు నివేదన, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించబడ్డాయి. తరువాత దేవస్థాన గో సంరక్షణశాలలో కూడా శ్రీకృష్ణుని పూజ, గో పూజ జరిపించబడ్డాయి. మన వేదసంస్కృతిలో గోవుకు ఎంతో విశేషస్థానం ఉంది. మన వేదాలు ఉపనిషత్తులు, శాస్త్రాలు, పురాణాలు మొదలైనవన్నీ కూడా గోపూజ ఫలితాన్ని విశేషంగా పేర్కొన్నాయి. గోవు సకల దేవతలకు ఆవాస స్థానం కావడం చేత గోవును పూజించడం వలన దేవతలందరినీ పూజించిన ఫలితం లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా గోపూజను ఆచరించడం వలన లోకం సుభిక్షంగా ఉంటుందని, శాస్త్రాలు పేర్కొంటున్నాయి.

## రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో విద్యారంగ సమస్యలపై ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులపై చర్చించాలి... ఎన్ ఎస్ యు ఐ డిమాండ్..




ఎమ్మిగనూరు ఆగస్టు 26 విభారె న్యూస్..బుధవారం జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో విద్యా రంగ సమస్యలపై, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేయాలని, సంక్షేమ వసతి గృహాల పెంపు, రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల పైన చర్చించి, పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగులు లక్షలాదిమంది రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగల కోసం ఎదురుచూస్తున్నారని, పలు అంశాలపై మంత్రివర్గంలో చర్చించాలని ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ కానిస్టేబుల్, ఎస్సై, ప్రభుత్వ పాఠశాలలో లైబ్రరీ పోస్టులు, నాన్ టీచింగ్, సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీల్లో భాగంగా డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటుకు, ఖాళీగా ఉన్న పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని,వసతి గృహాల విద్యార్థులకు సొంత భవనాలు పెండింగ్లో ఉన్న డైట్ విడుదల చేయాలని, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, సన్న బియ్యం సరఫరా చేయుటకు, వసతి గృహాలకు రెగ్యులర్ వార్డెన్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి వర్గాన్ని కోరారు.

## నేడు శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన హుండీ లెక్కింపు...




కౌతాళం ఆగస్టు 26 విభారె న్యూస్..శ్రీ నరసింహ ఈరన్న స్వామి వారి దేవస్థానం ఉరుకుంద కార్యనిర్వహణాధికారి వారి ఆదేశముల మేరకు,దేవస్థానం నందు శ్రీ స్వామి వారి హుండీ లెక్కింపు కార్యక్రమము అనగా నేటి ఉదయం 7 గంటలకు నిర్వహించబడును.

## గురు రాఘవేంద్ర ప్రాజెక్టు నీ సందర్శించిన ఎమ్మిగనూరు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బుట్టా రేణుక



ఎమ్మిగనూరు :--నందవరం మండల లో మాచాపురం చెరువు, చిలకలడోన పంప్ హౌస్, గంగవరం పంప్ హౌస్ మరియు పూలచింత చెరువుల ను సందర్శించిన వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి బుట్టా రేణుక ,బుట్టా శివ నీలకంఠ .ఆమె మాట్లాడుతూ పంప్ హౌస్ ల లో మోటర్లు, ట్రాన్స్ఫార్మర్లు చోరీ చేసిన దొంగలను ఇంతవరకు గుర్తించకుండా,చోరుకి గురై దాదాపు రెండు నెలలు అవుతున్న ఇంతవరకు మరమ్మతులు చేయకుండా చోద్యం చూస్తున్న అధికారులు,ప్రభుత్వం పై మండిపడ్డారు. ఇప్పుడైనా కనీసం త్వరగా మరమ్మతులు చేసి ఒక పంటకైన నీళ్లు అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కనకవీడు లక్ష్మి కాంత్ రెడ్డి, మాజీ ఎల్ ఎల్ సి డైరెక్టర్ గడ్డం నారాయణరెడ్డి,ముగతి విరుపాక్షి రెడ్డి,జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190